TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 65 | 27 ఆదివారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌పై

మళ్లీ దాడులు

హోర్ముజ్ జలసంధి రీఓపెనింగ్ అంశంపై ఇరాన్ తాజాగా ఏడు రోజుల శాంతి ప్రతిపాదన చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికల తర్వాత మళ్లీ ఇరాన్‌పై దాడులు చేసే అవకాశాలు ఉన్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే ఆ వ్యాఖ్యలకు చెందిన రిపోర్టును వాల్‌స్ట్రీట్ జర్నల్ రాసింది.



‘పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు’..

ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు
- పెట్టుబడికి భౌతిక బంగారం కన్నా ఈటీఎఫ్‌లు మేలంటున్న నిపుణులు.



అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున్న ధన్‌తేరస్, దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ...మిగతా 2 లో...

‘సర్’ నోటీసులపై ఈసీ కీలక ప్రకటన..

వ్యక్తిగత హాజరు అవసరం లేదు!

- సర్ నోటీసులపై ఈసీ కీలక ప్రకటన
- అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత హాజరు అవసరం లేదు
- కొత్త ఓటర్లు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు
- 20 రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటరు జాబితా సవరణ పూర్తి
- ఫారం-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని వెల్లడి



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక ఊరటనిచ్చింది. ఓటర్లు వ్యక్తిగత విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. బీఎల్ఓలే ఓటర్ల ఇంటికి వచ్చి అవసరమైన డాక్యుమెంట్లను తీసుకుంటారని వివరించింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమావేశమై పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. ...మిగతా 2 లో...



ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం.. నా ఫాంహౌస్ కబ్జా భూమి కాదు: కవిత

- ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని దింపుతామన్న కవిత
- రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని విమర్శ
- తన ఆస్తులకు సంబంధించిన ప్రతి వివరం అఫిడవిట్లో క్లియర్ గా ఉందని వెల్లడి

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో తాము నిలవబోతున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున అధికారికంగా అభ్యర్థిని బరిలోకి దించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఇదే సమయంలో ఫిరాయింపు రాజకీయాలపై మండిపడిన ఆమె... ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి, వేరే పార్టీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని దానం నాగేందర్ తీరును పరోక్షంగా తప్పు బట్టారు. ఇక కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణపై స్పందిస్తూ...

...మిగతా 2 లో...



కుమార్తె నిశ్చితార్థంపై షర్మిల భావోద్వేగ పోస్ట్.. సీఎం రేవంత్‌కు

ప్రత్యేక ధన్యవాదాలు

- ఇటీవల షర్మిల కుమార్తె నిశ్చితార్థం
- సోషల్ మీడియాలో స్పందించిన వైఎస్ షర్మిల
- ‘వివాహ బంధానికి తొలి అడుగు’ అంటూ భావోద్వేగ పోస్ట్
- నవంబరు 25న వివాహం, డిసెంబరు 5న రిసెప్షన్

వేడుకకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన షర్మిల

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన కుమార్తె అంజలి రెడ్డి నిశ్చితార్థం గురించి సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. “వివాహ బంధానికి తొలి అడుగు” అంటూ ఆమె ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. తన కుమార్తె అంజలి, సోమల రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థ మహోత్సవం కన్నుల పండువగా జరిగిందని తెలిపారు.దేవుని దీవెనలు, అమ్మ ప్రేమ, నాన్న వైఎస్సార్ ఆశీస్సులతో ఇరు కుటుంబాల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగిందని షర్మిల పేర్కొన్నారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు నూతన జంటను ఆశీర్వదించారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా, కుటుంబంతో సహా విచ్చేసి నూతన జంటను దీవించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు షర్మిల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కొన్ని అందమైన క్షణాలను పంచుకుంటున్నానని చెబుతూ వేడుకకు సంబంధించిన ఫొటోలను ఆమె షేర్ చేశారు. రాలేకపోయినా మంచి మనసుతో తన బిడ్డను ఆశీర్వదించిన ప్రతి ఆత్మబంధువుకి వందనం అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.కాగా, సెప్టెంబరు 24న హైదరాబాద్‌లో అంజలి రెడ్డి, రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థం జరిగింది. వీరి వివాహాన్ని నవంబరు 25న, వివాహ రిసెప్షన్‌ను డిసెంబరు 5న నిర్వహించనున్నట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి.



రేవంత్ ‘నిజాయతీ గల మోసగాడు’: కేటీఆర్

- రైతుబంధుపై ప్రభుత్వాన్ని తప్పుబట్టిన కేటీఆర్
- హామీలు అమలు కాలేదని ఆరోపణ
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి
- 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా
- సెప్టెంబర్ 28 నుంచి పట్టభద్రుల ఓటరు నమోదుకు పిలుపు

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ ‘నిజాయతీ గల మోసగాడు’ అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు.తెలంగాణ భవన్‌లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.

...మిగతా 2 లో...

కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు..

ప్రభుత్వం కీలక ప్రకటన

- కాళేశ్వరం బ్యారేజీల

పునరుద్ధరణకు రంగం సిద్ధం



కాళేశ్వరం ప్రాజెక్ట్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు నవంబర్ రెండో వారంలో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ చేశారు. తాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.

...మిగతా 2 లో...

గణేశ్ నిమజ్జనం సక్సెస్..

పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్

- హైదరాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జనం
- విజయవంతమైన బందోబస్తుతో పోలీసుల సంబరాలు

హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును విజయవంతంగా నిర్వహించడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు.నిమజ్జన ప్రక్రియ ముగిసిన అనంతరం, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి సీపీ సజ్జనార్ నృత్యం చేశారు. ...మిగతా 2 లో...

ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు: జగదీశ్ రెడ్డి

- విద్యుత్ రంగాన్ని రేవంత్ ప్రభుత్వం నాశనం చేసిందన్న జగదీశ్ రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా మితుంటారని దుయ్యబట్టారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని, ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ, కర్ణాటక ప్రభుత్వాల పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారని దుయ్యబట్టారు. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513 వార్త దీపిక

కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు..

ప్రభుత్వం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించిన డిజైన్లను అక్టోబర్ 5న కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి సమర్పించనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి అవసరమైన సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. 2027 వర్షాకాలం నాటికి ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. బ్యారేజీల భద్రత, నాణ్యత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) సహా నిపుణుల కమిటీలు లేవనెత్తిన అభ్యంతరాలను, సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల మేరకే పనులు చేపడతామని వెల్లడించారు. ఈ మూడు బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేసి, వాటి పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ఆయన ఈ సమావేశంలో నొక్కిచెప్పారు.

ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు: జగదీశ్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఇక యాదాద్రి పవర్ ప్లాంట్‌పై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సిమెంట్ పరిశ్రమలకు అవసరమైన యాష్ (బూడిద) అవసరాలను దృష్టిలో ఉంచుకునే దాన్ని దామరచర్లలో ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ఎండిపోతున్న పొలాలు సీఎం రోజువారీ డ్రామాలతో పండవని, ఇప్పటికైనా అనవసరపు పనులు మాని పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు.పాలిచ్చే ఆవులాంటి ట్రాన్స్‌కోను తన సన్నిహితులకు కట్టబెట్టేందుకు సీఎం రేవంత్ కుట్ర పన్నుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. దేశంలో ఢిల్లీ, ముంబై, ఒడిశా వంటి ప్రాంతాల్లో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించిన చోట ప్రజలపై విపరీతమైన భారం పడిందని అన్నారు. కేసీఆర్ మీద ఎంత ఒత్తిడి ఉన్నా నాటి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేయలేదని, కానీ ప్రస్తుత సర్కార్ మాత్రం కమీషన్లకు ఆశపడి ట్రాన్స్‌కో లక్షల కోట్ల ఆస్తులను కారుచౌకగా అమ్మేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో ట్రాన్స్‌కో ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రశ్నించిన అధికారులపై ఏసీబీ కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ తీవ్రంగా పోరాడుతుందని హెచ్చరించారు. నాటి సీఎం కేసీఆర్ చొరవతోనే తెలంగాణ చీకట్ల నుంచి వెలుగులోకి వచ్చిందని కొనియాడారు. అసాధ్యమనుకున్న 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను కొన్ని నెలల వ్యవధిలోనే అన్ని వర్గాలకు అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు. కేవలం ట్రాన్స్‌కోపైనే రూ.36 వేల కోట్లు వెచ్చించి, ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిచినా మరో మార్గం ద్వారా అనుసంధానించే అధునాతన గ్రిడ్ వ్యవస్థను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

గణేశ్ నిమజ్జనం సక్సెస్..

పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనాం

మొదటిపేజీ తరువాయి

'ది ప్యారడైజ్' చిత్రంలోని 'ఆయా షేర్' పాటకు ఆయన చిందులేశారు. గత కొన్ని రోజులుగా విధుల్లో నిమగ్నమై అప్రమత్తంగా ఉన్న పోలీసులు, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారి స్వయంగా వారితో కలవడంతో సిబ్బందిలో ఉత్సాహం రెట్టింపైంది.మరోవైపు, నగరంలో నిమజ్జన క్రతువు ముగియడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేశారు. సచివాలయం పరిసర ప్రాంతాలైన ట్యాంక్‌బండ్, లిబర్టీ, అసెంబ్లీ మార్గాల్లో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

ప్రజా క్రాంతి ఘట్కేసర్ సెప్టెంబర్ 26 శనివారం



మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధి యంనంపేట బ్రిడ్జిపై శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో బీటెక్ విద్యార్థి కిషోర్ (20) మృతి చెందగా, విజయ అనే యువతి తీవ్రంగా గాయ పడింది ఆమెను మేడిపల్లిలోని శ్రీకర ఆస్ప త్రికి తరలించారు.నాగర్‌కర్నూల్ జిల్లా తిప్పారెడ్డిపల్లికి చెందిన కిషోర్ బి.ఎన్. రెడ్డినగర్‌లో నివాసముంటూ ఇబ్రహీం పట్న ంలోని సెయింట్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువు తున్నాడు తన బంధువు విజయను పరీక్ష రాసేందుకు యంనంపేటలోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలకు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది సమాచారం అందుకున్న పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

SR కాలేజీ అఫ్ హోటల్ మేనేజ్మెంట్ లో వరల్డ్ టూరిజం డే మరియు ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు

వార్త బిపీక న్యూస్:

హుజురాబాద్ పట్టణంలో SR కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ వరల్డ్ టూరిజం డే మరియు ఫుడ్ ఫెస్టివల్ ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు గారు విద్యార్థులు చేసిన వరల్డ్ వండర్స్, క్యూలినరీ కాంపిటీషన్, కాక్టెల్స్ మొక్టెల్స్, ఫ్లవర్ ఆరెంజ్మెంట్స్, టవల్ ఆర్ట్స్, విద్యార్థులు చేసిన ప్రతిభను గుర్తించి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. అనంతరం SR కాలేజ్ చైర్మన్ అనూష రెడ్డి, మరియు డైరెక్టర్ శ్రీజ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.“ పర్యాటకం అంటే కేవలం ఒక ప్రదేశాన్ని సందర్శించడం కాదు “. ఒక ప్రాంతం యొక్క చరిత్రను తెలుసుకోవడం, సాంస్కృతిని అర్థం చేసుకోవడం, ప్రజల జీవన విధానాన్ని అనుభవించడం, వారి ఆహార సాంప్రదాయాలను రుచి చూడడం”. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, సొల్లు సునీత బాబు, సందమల్ల పుణ్య బాబు, కొండ ప్రశాంతి మురళి మరియు రాజేశ్వర్ రెడ్డి S= కాలేజ్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు



30 లోపు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులు పూర్తి చేయాలి కలెక్టర్ భవేష్ మిశ్రా

వార్త బిపీక న్యూస్

రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపులను ఈ నెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. నిజామాబాద్ నగరం సహా ఆర్మూర్, బోధన్, రుద్రూర్, మోర్తాడ్, బాల్కొండలలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సంబంధిత అధికారులతో కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన చోట లబ్ధిదారులకు కేటాయింపులు జరుపుతున్నామని, ఇదే తరహాలో మిగతా చోట్ల కూడా ఈ నెలాఖరు లోగా కేటాయింపులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను సమగ్ర పరిశీలన జరపాలని, ఆ జాబితా ఆధారంగా డ్రా పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలన్నారు. జాబితాలో అనర్హులు ఉంటే వారి పేర్లను తొలగిస్తూ, అనర్హతకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు తదితర కేటగిరీల వారీగా నిర్దేశించిన రిజర్వేషన్ల మేరకు రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలు, అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులు జరపాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెలాఖరు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, హౌసింగ్ ఇంచార్జి పీ.డీ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, హౌసింగ్ ఏ.ఈ నివర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం:

రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

వార్త బిపీక న్యూస్

దొరల పాలనను ధిక్కరించి, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆమెకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె నిర్భయంగా పోరాడారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పిలుపునిచ్చారు.



నాగర్ కర్నూల్ జిల్లా నాగనూల్ గ్రామంలో ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు

వార్త బిపీక న్యూస్

నాగర్ కర్నూల్ పరిధిలోని నాగనూల్ లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె నిర్భయంగా పోరాడారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు.రజక సహకార సంఘం సభ్యులు, శ్రీనివాసులు. వెంకట్ రాములు గ్రామస్థులు, యువకులు, మహిళలు పాల్గొని ఐలమ్మకు ఘన నివాళులర్పించారు.



'సర్' నోటీసులపై ఈసీ కీలక ప్రకటన..

వ్యక్తిగత హాజరు అవసరం లేదు!

మొదటిపేజీ తరువాయి

సవరణ ప్రక్రియలో భాగంగా ఫారం-6కు జతపరిచే డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని ఈ సందర్భంగా ఈసీ గుర్తుచేసింది. బీహార్, పశ్చిమ బెంగాల్‌తో సహా ఇప్పటికే 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తయిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. జాబితాలో పేర్లు లేని వారు, యువత, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఇందుకోసం సంబంధిత నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని (ఈ-ఆర్ఓ) సంప్రదించాలని, త్వరలో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని పేర్కొంది.ఇటీవల గోవాలో 97 మంది అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో గల్లంతైన ఉదంతంపై ఈసీ స్పందిస్తూ, బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి సర్వే చేయిస్తున్నామని తెలిపింది. గల్లంతైన వారిలో ఇప్పటికే 81 మంది ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకున్నారని గోవా సీఈవో వివరించారు.ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ సెక్రటరీకి రాసిన లేఖపై తలెత్తిన ఊహాగానాలపై కూడా ఈసీ స్పష్టత ఇచ్చింది. సదరు లేఖ ఎన్నికల సంఘానికి డిప్యుటేషన్‌పై వచ్చిన ఒక అధికారి పనితీరుకు సంబంధించినదని, అంతే తప్ప ఈసీ లేదా ఐటీ శాఖల విధానపరమైన అంశాలకు దానికి ఎలాంటి సంబంధం లేదని వివరించింది.

'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'..

మొదటిపేజీ తరువాయి

ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాన్ని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాన్ని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన్న ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది.ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాన్ని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతున్నారు.పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉన్నవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు. కేవలం పెట్టుబడి కోసమైతే, భౌతిక బంగారానికి బదులుగా గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమ ప్రత్యామ్నాయాలని ఆయన వివరించారు. ఏదేమైనా, ప్రధాని పిలుపునకు అసలైన పరీక్ష రాబోయే పండగల సీజన్‌లోనే ఎదురుకానుంది.

రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు': కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అన్నారు. కానీ పరిస్థితి 'అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు

ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం.. నా ఫాంహౌస్ కబ్జా భూమి కాదు: కవిత

మొదటిపేజీ తరువాయి

కేవలం క్లరికల్ తప్పుల పేరుతో ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శలున్నాయని, బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఈ కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో నడుస్తోందని ఆమె ఆరోపించారు.ఆదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని, ప్రభుత్వం వాటిని తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. నిమ్స్, నీలోఫర్ వంటి పెద్ద ఆసుపత్రులలో మంత్రులు స్వయంగా ఫోన్ చేసినా బెడ్లు దొరకని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 11 రకాల ఆరోగ్య పథకాలకు కనీస బడ్జెట్ కేటాయించలేదని, ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని దుయ్యబట్టారు.ప్రభుత్వ ఆసుపత్రులను మంత్రులు పట్టించుకోవడం మానేశారని విమర్శించిన కవిత... జిల్లాల కలెక్టర్లు క్రమం తప్పకుండా హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయాలని సూచించారు. తాము కూడా తెలంగాణ రక్షణ సేన తరపున ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి పరిస్థితులను మదింపు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇన్ని పసిమొగ్గలు రాలిపోతుంటే... తెలంగాణను సింగపూర్, దుబాయ్ చేస్తామని సీఎం, మంత్రులు ఎలా గొప్పలు చెప్పుకుంటారని నిలదీశారు. ఐటీడీఏకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో ఏకంగా 70 శాతం నిధులను ఖర్చు చేయకుండా వృథా చేశారని ఆరోపించారు. కోఠి ఆసుపత్రిలో మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామన్న ప్రతిపాదనను గత బీఆర్ఎస్ హయాంలోనే అడ్డుకున్నారని గుర్తుచేశారు.తన ఫామ్‌హౌస్‌పై వస్తున్న ఆరోపణలను కవిత పూర్తిగా ఖండించారు. తనది ఎలాంటి కబ్జా భూమి కాదని, ఇనాం లేదా అసైన్డ్ భూమి అంతకంటే కానేకాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై, ఇతర ప్రతిపక్ష నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఫామ్‌హౌస్‌లకు వెళ్లిన పెద్దలు అప్పట్లో ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

సంగారెడ్డి, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పక్కన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి జగదీష్, నాయకులు రామప్ప, నగేష్ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.





కంగ్టిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

నారాయణఖేడ్, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :


వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కంగ్టిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, స్థానిక తహశీల్దార్, ఎస్.ఐ, గ్రామ సర్పంచ్, రజక సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మను స్మరించుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రజక సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సావిత్రి సిద్ధిరాములు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం, హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘం నాయకులు, యువత, గ్రామస్తులు పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.



ఘనంగా వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి

సంగారెడ్డి, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పెపల్లి నర్సింలు, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో సమాజం సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆమె విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జావీద్ అలి, జిల్లా కార్యదర్శి వి. రవిలు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల దౌర్జన్యాలకు ఎదురొడ్డి పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఆమె పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 26, వార్త (దిపీక ప్రతినిధి):

తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతి, ఎస్బీ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐలు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, ఎస్బీ ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



శ్రీ రాచన్న స్వామి ఆలయ కమిటీ సభ్యుల సమావేశం

జహీరాబాద్, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని బండపేట గ్రామంలో రాచన్న స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారికి ఘనంగా సన్మానం చేయడం అభినందనీయం. అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాచన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు. సమాజంలో సేవాభావాన్ని, ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.





కేజీబీవీ, తెలంగాణ గురుకుల విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు

తాండూర్, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

పెద్దేముల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ పూర్వ విద్యార్థిని చాపల మహేశ్వరి కి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి తాండూర్ మొలక బాలల మాసపత్రిక ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో మహేశ్వరికి ఘనంగా సన్మానించారు. మహేశ్వరి పదవ తరగతిలో 8.5 జిపిఏ సాధించింది. అనంతరం తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల తాండూర్ కాన్జాపూర్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 976 మార్కులు సాధించి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని నీటి పరీక్ష రాయడం జరిగింది . నీటిలో 488 మార్కులు సాధించగలరు ఆమెకు ఆల్ ఇండియా ర్యాంకు 1,70,1 29, స్టేట్ ర్యాంకు 3371 లభించడంతో వరంగల్ కాకతీయ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎంబిబిఎస్ లో సీటు పొందారు. అమ్మానాన్నలు లేకపోయినా బాబాయి పిన్ని సహకారం గురువుల మార్గదర్శకంలో మహేశ్వరి పట్టుదలతో చదివి ఈ ఘనత సాధించిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాజుల బస్వరాజ్ కేవీఎం వెంకట్ అమ్మాయికి శాలువాతో సన్మానించిన అభినందనలు తెలిపారు. బస్వరాజ్ మాట్లాడుతూ అమ్మాయికి తల్లిదండ్రులు లేని కారణంగా తన వంతు ఆర్థిక సహాయంగా ప్రతి సంవత్సరం రూ.10వేల చొప్పున పుస్తకాల గురించి అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారేపల్లి సర్పంచ్ సునీత వెంకట్, ఉపసర్పంచ్ రామ్ రెడ్డి,పాఠశాల ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అమ్మాయి పేరెంట్స్ హన్మప్ప చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ జన్మదిన సందర్భంగా ఘన నివాళి

తాండూర్, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ధైర్య సాహసాలకు ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా పట్టణంలో బీసీసంఘం రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ రజక సంఘం పట్టణ అధ్యక్షుడు రాజు, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కృష్ణ, ఉపాధ్యక్షులు పెంటప్ప, బి.దవులయ్య నాయి బ్రాహ్మణ జిల్లా మాజీ కార్యదర్శి, అనిల్, నరేష్ గారు, రవికుమార్ పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా గణపతిశోభయాత్ర

తాండూర్, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

గణేష్ నగర్ మురళీకృష్ణ ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు గత 11 రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా లడ్డు వేలం వెయ్యడం జరిగింది. ప్రథమ లడ్డు రూ. 68,200, ద్వితీయాలాండు రూ. 25వేలు వినాయకుని శేష వస్త్రాలు వేలం పెట్టడం జరిగింది. రమేష్ శ్రీదేవి దంపతులు 4500 కు తీసుకున్నారు. అనిల్ అనిల్ అనిల్ సుమలత దంపతులు రెండు వేలకు తీసుకున్నారు. ప్రథమ లడ్డు తీసుకున్న వారు పాండు, ద్వితీయ లడ్డును దశరథ్ రెడ్డి భారతమ్మ దంపతులు దక్కించుకున్నారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి: కలెక్టర్ అంకిత్

భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

వార్త దీపిక న్యూస్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన త్లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడారని, తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మహిళల్లో స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఐలమ్మ పోరాటాలు, ఆశయాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పి. విజయలక్ష్మి, జిల్లా అధికారులు, బీసీ సంఘాల నాయకులు నేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, కే వంశీ, పి కొండల్, పి శంకర్, ఎన్ మల్లయ్య, ఎన్ మోహన్ రావు, కొదుమూరి సత్యనారాయణ, జి సత్యనారాయణ తదితరులు, కార్యాలయ సిబ్బంది



ప్రి ప్రైమరీ సిబ్బందిని వెంటనే నియమించాలి





స్కావెంజర్లకు, సిసిఎచ్ లకు నెల వేతనాలు చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

సంగారెడ్డి, సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

జిల్లాలో 132 ప్రి ప్రైమరీలలో ఇన్స్ ట్రక్టర్, ఆయాలను వెంటనే నియమించాలని, హైదరాబాద్ జీఎచ్ఎంసి పరిధిలో కలిసిన ప్రాంతాలకు 24 శాతం ఇంటి అద్దె వర్తింపు ఉత్తర్వులు ఇవ్వాలని, సదాశివపేట ట్రైజరీ పరిధిలో 13 శాతం ఎచ్ఆర్ఎ నిలుపుదల చేసిన కొండాపూర్, సదాశివపేట మండలాలలోని కొన్ని గ్రామాలకు, 13శాతం ఎచ్ఆర్ఎ అమలు చేయాలని, ప్రి ప్రైమరీ లలో విధులు నిర్వహిస్తున్న ఇన్స్ ట్రక్టర్, ఆయాలకు హానరోరియం వెంటనే చెల్లించాలని, స్కావెంజర్లకు, సిసిఎచ్ లకు, పిటిఐలకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఆధ్వర్యంలో కొత్త కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం. సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రి ప్రైమరీలలో గణనీయంగా విద్యార్థుల నమోదు పెరిగింది, కానీ ఇంతవరకు సిబ్బంది నియామకం జరుగలేదు. సంగారెడ్డి జిల్లాలో ఈ విద్యా సంవత్సరం మంజూరైన 132 ప్రి ప్రైమరీలలో ఇన్స్ ట్రక్టర్, ఆయాల నియామకం కోసం నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించి, మెరిట్ అభ్యర్థులను ఎంపిక చేసి జాబితా విడుదల చేసి, 2 నెలలైనప్పటికీ సిబ్బందిని నియమించకపోవడం శోచనీయం. ఫలితంగా ప్రి ప్రైమరీలలో చేరిన విద్యార్థులు తిరిగి ఇంటిదారి పడుతున్నరు. దీనితో ప్రభుత్వ ఉద్దేశ్యం నీరుగారిపోతుందని తెలిపారు. ప్రి ప్రైమరీలలో వెంటనే సిబ్బందిని నియమించి, పని చేస్తున్న వారికి వేతనాలు చెల్లించాలని, వేతనాలు పెంచాలని, హైదరాబాద్ మునిసిపాలిటిలో కలిసిన గ్రామాలకు 24 శాతం, సదాశివపేట ఎస్టీఓ పరిధిలోని కొన్ని గ్రామాలకు 13 ఇంటిఅద్దెను పునరుద్ధరించాలని, స్కావెంజర్లకు, మధ్యాహ్న భోజన వర్కర్లకు వేతనాలు చెల్లించాలని టీపీటీఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి, కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసనలో జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్లు భూమి శ్రీనివాస్, కంరోద్దీన్, జీవన్ రావ్, ఉపాధ్యక్షులు బిచ్చయ్య, నాసర్ పటేల్, మల్లికార్జున్, విజయ్ భాస్కర్, చంద్రప్రకాశ్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాసా చారి, జగన్నాథంశివశంకర్, జనార్దన్, యాదగిరి, శ్రీనివాస్, ఆనందం, సిద్దేశ్వర్, శ్రీధర్, దశరత్, పుండరీకం, రాములు, రాజశేఖర్, లక్ష్మణ్, బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపల్లి పాండు, బిసి యూత్ నాయకులు రమేష్, ప్రి ప్రైమరీ సిబ్బంది నవీన, కవిత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ ను సన్మానించిన: మాడిశెట్టి సుస్మిత:

వార్త దీపిక న్యూస్

రామడుగు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాథమిక పాఠశాల లో గల విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామడుగు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మాడిశెట్టి సుస్మిత ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు టిఫిన్ బాక్సులు అవసరమైన వస్తువులు శనివారం అందజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ కొత్తూరి సంధ్యకు ఘనంగా సన్మానించారు. పిల్లలకు బిస్కెట్స్ స్నాక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా నాయకులు పుష్పలత రమ్య భాగ్య సుమలత సంధ్య తదితరులు పాల్గొన్నారు.



నా కుటుంబమే కాదు సంగారెడ్డి ప్రజలందరు నా కుటుంబ సభ్యులు









సంగారెడ్డి సెప్టెంబర్ 26, వార్త దీపిక న్యూస్ :

జగ్గారెడ్డి కుటుంబం అంటే జగ్గారెడ్డి భార్య, కూతురు, కొడుకే కాదు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులేనని, గణపతి నిమజ్జన వేడుకల్లో అన్నారు. ప్రజల పక్షాన రూ. 21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డును వేలంలో జగ్గారెడ్డి దక్కించుకున్నారు. జగ్గారెడ్డి కుటుంబం అంటే జగ్గారెడ్డి భార్య , జగ్గారెడ్డి కొడుకు, జగ్గారెడ్డి కూతురు, జగ్గారెడ్డి కుటుంబ సభ్యులే కాదు, నియోజకవర్గ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులుగా అందరం కలిసి మెలసి ఉండాలంటూ అంటూ జరిగిన గణపతి నిమర్జనం వేడుకల్లో జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు ప్రస్తావించారు. ఓల్డ్ బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చైతనయువజన సంఘం వినాయక లడ్డూ వేలంలో ఆయన పాల్గొన్నారు. వేలం పాటలో రూ. 21 లక్షలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. సంగారెడ్డి ప్రజలందరి తరపున ఈ వేలంపాట పాడానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా తన ఆధ్వర్యంలో పండుగలు జరుగుతాయని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ప్రజలంతా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడం తనకు మరింత ఆనందాన్నిచ్చిందని వెల్లడించారు. దాని వేలం పాటలు పొందిన లడ్డును అక్కడికక్కడే అందరికీ తన కుటుంబ సభ్యుల ద్వారా పంచిపెట్టారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు సంగారెడ్డిలో జరిగిన నిమజ్జన వేడుకలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించారు. కింది బజార్ చెరువు వద్ద ఏర్పాటుచేసిన భారీ క్రేన్ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటే అక్కడి పరిస్థితిని సమీక్షించారు. విగ్రహాల ఊరేగింపులో ప్రజలకు ఇబ్బంది కలగకుండా జగ్గారెడ్డి స్వయంగా ఆటోలో, కాలినడకన తిరుగుతూ తనదైన శైలిలో ట్రాఫిక్ ను నియంత్రించారు.

గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి సమగ్ర చర్యలు

వార్త దీపిక న్యూస్

జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం కరీంనగర్‌లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ చైర్మన్లు సరిత తిరుపతి యాదవ్, చరణ్ కౌశిక్ యాదవ్, బొర్ర జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతుందని తెలిపారు. గొర్రెలకు బీమా చేయించుకోవాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కులవృత్తిని కాపాడుకుంటూనే ఆధునిక సాంకేతికత, మార్కెటింగ్‌తో గొర్రెల పెంపకాన్ని లాభదాయకమైన వ్యాపారంగా అభివృద్ధి చేయాలని అన్నారు. గొర్రెల పంపిణీతో పాటు పశువైద్యం, మేత, బీమా, మార్కెటింగ్, మాంసం విక్రయం, ప్రాసెసింగ్ వంటి అంశాలను అనుసంధానం చేసి కొత్త విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పెంపకందారులు ప్రస్తావించిన రుణభారం, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు

ఐలమ్మ త్యాగనిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయకం

పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి

వార్త దీపిక న్యూస్.

త్యాగమూర్తి వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య మరియు రామగిరి మండల రజక సంఘం అధ్యక్షుడు ధర్మల రాజయ్య అర్పించారు.ఈ సందర్భంగా నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర చిరస్మరణీయం అయిలమ్మగా వరంగల్ జిల్లా కిష్టారంలో పుట్టి పాలకుర్తిలో మెట్టినింట అడుగుపెట్టి స్థిరపడిన ఆమె నిజాం పాలనలో విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి భూస్వామ్య దోపిడీని, వెట్టి చాకిరిని ధైర్యంగా ఎదిరించి తన భూమి తను పండించిన పంటపై తనకే హక్కు ఉంటుందని నినదించి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ ఆ రోజుల్లో ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకుగా పాల్గొని అణగారిన వర్గాల్లో చైతన్యం నింపిన ధీరవనిత చాకలి ఐలమ్మ ఆమె చేసిన త్యాగం ప్రదర్శించిన తెగువ నేటి తరానికి ముఖ్యంగా మహిళలోకానికి స్ఫూర్తిదాయకమని కేవలం భూమి కోసమే కాకుండా ఆత్మగౌరవం సామాజిక న్యాయం సమానత్వం కోసం జరిపిన ఆమె పోరాటపాటిమ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని అని ఆమె జీవిత గమనంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఆమె కుటుంబ సభ్యులను అగ్రవర్ణాలైనా రెడ్లు, దేశ్ ముఖులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జడవకుండా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ నేటికీ ఆమె ఆశయాలు సజీవంగా ఉన్నాయని అన్యాయాన్ని ఎదిరించి హక్కుల కోసం పోరాడాలని సందేశాన్ని ఆమె జీవితం మనకు అందిస్తుందని ఆమె ఆశయ సాధన కోసం మనం కృషి చేయడమే ఆమెకు మనమందించే నిజమైన నివాళులు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మరియు బేగంపేట గ్రామపంచాయతీ వార్డు మెంబర్ మాదాసి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి రాజమల్లు, సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య జనరల్ సెక్రెటరీ బండి మొండయ్య, మండల రజక సంఘం ఉపాధ్యక్షులు కందికిష్టయ్య కుదురుపాక భీమయ్య, సభ్యులు కొల్లూరు రాములు మామిడి మల్లయ్య చెలికట్ల మల్లేష్ బండి ఆనంద్ ఎదుల్ల సదయ్య రత్నాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పున్నం మణి భక్తుల రమేష్ బత్తిని ప్రశాంత్ గారెలు మరియు టిఆర్ఎస్ పార్టీ పన్నూరు మాజీ ఎంపీటీసీ శ్రీమతి ఆశాకుమారి తదితరులు పాల్గొన్నారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984